నేడు ఆధునిక సాంకేతిక విధానాలపై రైతులకు అవగాహన

బెల్లంపల్లిరూరల్, మార్చి5: బెల్లంపల్లి మండలంలోని కన్నాల రైతు వేదిక భవనంలో బుధవారం ఉదయం 11 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు ఆధునిక సాంకేతిక విధానాలపై అవగాహన కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు మండల వ్యవసాయాధికారి వందన తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు రాష్ట్ర స్థాయి వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొని తమ సూచనలు అందించనున్నట్లు ఆమె తెలిపారు. రైతులకు ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో చేపట్టనున్న ఆధునిక సాంకేతిక విధానాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

9 నుంచి క్యారమ్స్ పోటీలు

బెల్లంపల్లి, మార్చి 5 : తెలంగాణ రాష్ట్ర క్యారమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 9 నుంచి 12 వరకు హైదరాబాద్‌లోని మన్సూరాబాద్ కమ్యూనిటీ హాల్‌లో సీనియర్ అంతర్ జిల్లాల క్యారమ్స్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా క్యారమ్ అసోసియేషన్ కార్యదర్శి రాచకట్ల బాలరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి తనుగుల రాజన్న తెలిపారు. పురుషులు, మహిళలు, వెటరన్ విభాగాల్లో పోటీలుంటాయని పేర్కొన్నారు. తమ ఎంట్రీలను ఈ నెల 6వ తేదీలోపు పంపాలని వెల్లడించారు. గెలుపొందిన క్రీడాకారులను జాతీయ పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9440010404ను సంప్రదించాలని సూచించారు.

ధరణిలో 18 దరఖాస్తులు పరిష్కారం

వేమనపల్లి,మార్చి 5 : వేమనపల్లి మండలంలో ధరణిలో పెండింగ్‌లో ఉన్న 18 దరఖాస్తులను మంగళవారం పరిష్కరించినట్లు తహసీల్దార్ రమేశ్ తెలిపారు. ఇప్పటి వరకు 42 దరఖాస్తులను పరిష్కరించామని, మిగిలిన 51 దరఖాస్తులను ఈ నెల 9వ తేదీలోపు పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లక్ష్మణ్, సర్వేయర్ ఆశిష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311802-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

పారదర్శకంగా సామాజిక తనిఖీ

• డీఆర్డీవో కిషన్ • ఈజీఎస్ పనుల్లో అవకతవకలపై రూ 89,317 రికవరీ, రూ.16 వేల జరిమానా

మాట్లాడుతున్న డీఆర్డీవో కిషన్

బెల్లంపల్లిరూరల్, మార్చి 5: ఉపాధిహామీ పనులకు సంబంధించి అన్ని గ్రామపంచాయతీల్లో సామాజిక తనిఖీ కార్యకర్తలు పారదర్శకంగా తనిఖీలను నిర్వహించి నివేదికలను సిద్ధం చేశారని డీఆర్డీవో కిషన్ తెలిపారు. మంగళవారం బెల్లంపల్లి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ గోమాస శ్రీనివాస్ అధ్యక్షతన ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. మండలంలో ఎక్కడ కూడా పూర్తి చేసిన పనులకు సంబంధించిన వర్క్‌ఫైల్ నమోదు చేయలేదని తనిఖీబృందం అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అంకుశం పంచాయతీలో పనులు అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు. చంద్రవెళ్లి పంచాయతీలో మొక్కల సంరక్షణపై నిర్లక్ష్యం వహించినట్లు అధికారులకు నివేదించారు. మండలంలో పూర్తి చేసిన 288 పనులకు సంబంధించి రూ 39,8554 లక్షల మెటీరియల్ అందించినట్లు తెలిపారు. దుగినెపల్లి పంచాయతీలో తనిఖీబృందానికి పంచాయతీ కార్యదర్శి సహకరించలేదని సామాజిక తనిఖీ కార్యకర్తలు అధికారులకు తెలిపారు. దీనిపై అడిషనల్ డీఆర్డీవో దత్తారావ్ స్పందిస్తూ కార్యదర్శికి పై చర్యలకు ఆదేశించారు. అవకతవకలకు పాల్పడిన వారికి రూ.16వేల జరిమానాతో రూ 73,317 రికవరీకి అడిషనల్ డీఆర్డీవో దత్తారావ్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ సురేశ్, ఎంపీడీవో మహేందర్, ఉపాధిహామీ విజిలెన్స్ ఆఫీసర్ కిరణ్, ఎస్ఆర్పీ భగవంత్, ఏపీవోలు డేవిడ్ ఎస్తర్, ఎస్‌డీ జీనత్, టీసీ అనిల్, ఎంపీటీసీలు పొట్లపల్లి సుభాష్ రావు, అమ్మక్క, శకుంతలతో పాటు మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు. ఉపాధిహామీ పనులు చేసుకునేందుకు తమకు అనుమతించాలని డీఆర్డీవో పీడీ కిషన్‌కు బెల్లంపల్లి మండలంలోని వీవోఏలు మంగళవారం వినతిపత్రం అందజేశారు.

ఈజీఎస్ పనుల పరిశీలన

ఉపాధిహామీ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో శశికళ

జన్నారం, మార్చి 5 :మండలంలోని ఇందన్‌పెల్లిలో ఉపాధిహామీ పనులను ఎంపీడీవో శశికళ పరిశీలించారు. కూలీలకు కల్పించిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. హాజరు రిజిష్టర్లను పరిశీలించారు. ఆమె వెంట ఎంపీవో రమేశ్, ఏపీవో రవీందర్ పాల్గొన్నారు.

సదరం శిబిరం

చిన్నారికి వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

శిబిరానికి హాజరైన ప్రజలు

మంచిర్యాల ఏసీసీ, మార్చి 5: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ దవాఖానలో మంగళవారం ఆర్థోవిభాగానికి సంబంధించిన సదరం శిబిరాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి సంబంధించి ఆన్‌లైన్లో 50 మంది స్లాట్ బుక్ చేసుకోగా 47 మంది హాజరయ్యారు. ఆర్థోవైద్యుడు శ్రీకాంత్ వైద్య పరీక్షలు నిర్వహించారు. అర్హులైన వారికి సర్టిఫికెట్లను అందజేయనున్నట్లు తెలిపారు.

205 ప్రజాపాలన దరఖాస్తులు

మంచిర్యాలటౌన్, మార్చి 5: మంచిర్యాల మున్సిపాలిటీలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రంలో మంగళవారం 205 మంది తమ దరఖాస్తులను అందించారు. మహిళలు, పురుషులకు వేర్వేరుగా రెండు కౌంటర్లను ఏర్పాటు చేశారు.

పశువులకు సకాలంలో టీకాలు అందించాలి

• జిల్లా పశువైద్య, పశు సంవర్ధకశాఖ సంయుక్త సంచాలకుడు రమేశ్

బహుమతిని అందజేస్తున్న డా. రమేశ్

హాజీపూర్, మార్చి 5 : జిల్లాలోని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణతో పాటు ఇతర వ్యాధుల నియంత్రణకు సకాంలో టీకాలు అందించేందుకు కార్యాచరణ రూపొందించాలని జిల్లా పశువైద్య, పశు సంవర్ధకశాఖ సంయుక్త సంచాలకుడు రమేశ్ అన్నారు. మంగళవారం మండలంలోని గుడిపేటలో ఏర్పాటు చేసిన రైతు శిక్షణ కేంద్రంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్వంలో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకుడు మాట్లాడుతూ జిల్లాలోని పశువులకు వ్యాధి నియంత్రణ టీకాలు అందించేందుకు ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 10వ తేదీ వరకు సంబంధిత కార్యాచరణ రూపొందించాలన్నారు. పశువైద్యులు, పారా వెటర్నరీ సిబ్బంది, గోపాల మిత్రలు సమన్వయంతో పని చేసి రైతులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. షిప్ సాక్స్, తైలేరియా వ్యాక్సినేషన్ ప్రక్రియ ఒక వారంలోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తద్వారా ఆడ దూడల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆరోగ్య సిబ్బందికి సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తూ సీపీఆర్ ద్వారా ఆపత్కర పరిస్థితుల్లో ఉన్న వారి ప్రాణాలు కాపాడవచ్చని వివరించారు. అనంతరం ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా పశువైద్య సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్య శాఖ సహాయ సంచాలకుడు ఈర్ల శంకర్, డా. లహరి, పశువైద్య క్షేత్ర కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో నమూనా ఎన్నికలు

ఓటు హక్కు వినియోగించుకుంటున్న విద్యార్థి

దండేపల్లి, మార్చి5: దండేపల్లి మండలంలోని వెల్గనూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం మాక్ పోల్(నమూనా ఎన్నికలు)నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నామినేషన్ల స్వీకరణ నుంచి మొదలు ఓటింగ్, ఓట్ల లెక్కింపు నిర్వహించారు. విద్యార్థులే ఎన్నికల అధికారులుగా వ్యవహరించి పోలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం విజయలక్ష్మి, ఉపాధ్యాయులున్నారు.

కోటపల్లిలో..

కోటపల్లి, మార్చి 5 : ఎన్నికల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కోటపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఓటర్ల జాబితా తయారీ, ఎన్నికల షెడ్యూల్ ప్రకటన, నామినేషన్ల దాఖలు, ఎన్నికల నిర్వహణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఎన్నికల అధికారిగా పాఠశాల హెచ్ఎం కృష్ణమూర్తి, అసిస్టెంట్ ఎన్నికల అధికారి బాణాల లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయం తనిఖీ

పోటీ పరీక్షల అభ్యర్థులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాహుల్

బెల్లంపల్లి, మార్చి 5 : బెల్లంపల్లి శాఖ గ్రంథాలయాన్ని అదనపు కలెక్టర్ రాహుల్ మంగళవారం తనిఖీ చేశారు. రీడింగ్ రూమ్‌లను పరిశీలించారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకే గ్రంథాలయాన్ని తెరిచి ఉంచుతున్నారని పోటీ పరీక్ష అభ్యర్థులు తెలిపారు. గ్రంథాలయంలో సిబ్బంది కొరత, తదితర సమస్యలపై విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఆయన గ్రంథాలయంలో నెలకొన్న అన్ని సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, తదితరులున్నారు.

22 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

నిందితుడితో టాస్క్‌ఫోర్స్ పోలీసులు

మంచిర్యాల ఏసీసీ, మార్చి 5: అక్రమంగా రవాణా చేస్తున్న సుమారు 22 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని మంగళవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధి చుట్టపక్కల ప్రాంతాల నుంచి తక్కువ ధరలకు పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి, అక్రమ రవాణా చేస్తున్నారనే పూర్తి సమాచారం అందింది. ఈ మేరకు టాస్క్ ఫోర్స్ సిబ్బంది రాకేశ్, తిరుపతి, రాజులు కలిసి సున్నంబట్టి, సూర్యానగర్ ప్రాంతంలో తనిఖీ నిర్వహించారు. అశోక్ లీలాండ్ ట్రాలీని ఆపి తనిఖీ చేయగా 22 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.70వేలు ఉంటుందని తెలిపారు. ట్రాలీలో ఉన్న మంచిర్యాల ఎన్‌టీఆర్ నగర్‌కు చెందిన వానరాసి ఉమా మాహేశ్వర్‌ను అదుపులోకి తీసుకోని విచారణ నిమిత్తం మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

ఇసుక డంప్‌ల సీజ్

పరిశీలిస్తున్న తహసీల్దార్ వనజారెడ్డి

జైపూర్, మార్చి 5: జైపూర్ మండలంలోని రామారావుపేట శివారు కాచన్‌పల్లిలో గోదావరి నది నుంచి సుమారు 38 ట్రాక్టర్ల ఇసుకను తీసుకెళ్లి వివిధ ప్రాంతాల్లో నిల్ల చేయగా మంగళవారం తహసీల్దార్ వనజారెడ్డి సీజ్ చేశారు. అనుమతి లేకుండా ట్రాక్టర్ల ద్వారా గోదావరి నుంచి ఇసుకను తరలించి పలు ప్రాంతాల్లో డంప్ చేసి గోదావరిఖనితో పాటు ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారన్న సమాచారం మేరకు రెవెన్యూ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఇసుక డంప్‌లను సీజ్ చేసి మైనింగ్ డిపార్ట్‌మెంట్ వారికి అప్పగించినట్లు తెలిపారు.

కారు బోల్తా -ఒకరికి గాయాలు

మందమర్రి, మార్చి 5: మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని అందుగుల పేట గ్రామం నాలుగు వరుసల రహదారి పై ఓవర్ పై మంగళవారం కారు బోల్తా పడి ఒకరికి గాయాలయ్యాయి. మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం..తాండూర్ మండల పరిధిలోని కొత్త గ్రామానికి చెందిన జంబోజుల ప్రసాద్ మంచిర్యాల నుంచి కారులో తాండూర్ వస్తున్నాడు. ఈ క్రమంగా అదుపు తప్పి పై ఓవర్ చివరి భాగాన్ని బలంగా ఢీకొట్టగా కారు బోల్తా పడింది. అందులో ఉన్న ప్రసాద్‌కు గాయాలు కావడంతో 108 అంబులెన్స్‌లో బెల్లంపల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చెన్నూర్ ఆర్వోగా చంద్రకళ బాధ్యతల స్వీకరణ

చెన్నూర్ టౌన్, మార్చి 5 : చెన్నూర్ రిటర్నింగ్ అధికారిగా డీ చంద్రకళ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. చెన్నూర్ నియోజకవర్గానికి గతంలో ఆర్వోగా దత్తు విధులు నిర్వర్తించారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఆర్వోగా డీ.చంద్రకళ చెన్నూర్ నియోజవర్గానికి వచ్చారు.

పరిశ్రమలకు త్రిఫేజ్ విద్యుత్ అందించాలి

భీమారం, మార్చి 5 : భీమారం మండల కేంద్రంతో పాటు, ఆరెపల్లి, బూర్గుపల్లిలో పరిశ్రమలకు 24 గంటల త్రిఫేజ్ విద్యుత్‌ను అందించాలని యజమానులు గుడిమల్ల వెంకటి మేస్త్రీ, సత్యనారాయణరెడ్డి, బొల్లం శ్రీనివాస్, రాజబాపు, బాసాని పోశం, పెట్రోల్ పంపు నిర్వాహకులు సూర్యారెడ్డి డిమాండ్ చేశారు. త్రిఫేజ్ విద్యుత్ 24 గంటల పాటు సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నామని, ఆర్థికంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

రైలు కింద పడి ఒకరి ఆత్మహత్య

బెల్లంపల్లిరూరల్, మార్చి 5: బెల్లంపల్లి పట్టణంలోని బెల్లంపల్లిబస్తీకి చెందిన ఆయిల్ల రవి (35) మంగళవారం కన్నాల బ్రిడ్జి వద్ద డౌన్‌లైన్‌లో వెళ్తున్న రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ లక్ష్మారెడ్డి తెలిపారు. రవి కొన్ని నెలలుగా మద్యానికి బానిసై జీవితంపై విరక్తితో ఘాతుకానికి పాల్పడినట్లు తెలిపారు. రైల్వే ఎస్‌హెచ్‌వో టీ సుధాకర్ ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ లక్ష్మారెడ్డి తెలిపారు.

చింతగూడ వాసికి గురుకులంలో ఉద్యోగం

అఖిల

జన్నారం, మార్చి 5 :మండలంలోని చింతగూడకు చెందిన దుర్గం ప్రమీలాదేవి నందయ్య దంపతుల కూతురు దుర్గం అఖిల గురుకుల ఉపాధ్యాయురాలిగా నియమాక పత్రాన్ని హైదరాబాద్‌లో అందుకున్నారు. 5వ తరగతి నుంచి నిర్మల్ జిల్లాలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల హాస్టల్‌చర్చన్న ఎల్లాపూర్‌లో, డిగ్రీని మంచిర్యాలలోని సోషల్‌వెల్ఫేర్ కళాశాలలో, బీఈడీని గిరి వాణి కాలేజీ (చొప్పదండి)లో పూర్తి చేసి పట్టుదలతో చదువుకొని టీటీడబ్ల్యూఆర్ ఐఈ టీజీటీ సైన్స్‌లో ఉద్యోగం సాధించినట్లు తెలిపారు. అఖిలను తల్లిదండ్రులు, బంధువులు, గ్రామస్తులు అభినందించారు.

ఐఆర్‌సీఎస్ నూతన కమిటీ ఎన్నిక

నూతన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న డీసీవో నర్సయ్య

మంచిర్యాల అర్బన్, మార్చి 5 : పట్టణంలోని లయన్స్ క్లబ్‌లో మంగళ వారం జిల్లా సహకార అధికారి (డీసీవో) నర్సయ్య ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐఆర్‌సీఎస్) నూతన కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. 15 మంది డైరెక్టర్లకు గాను 15 నామినేషన్‌లు దాఖలు కావడంతో ఏకగ్రీవంగా సొసైటీ ఎన్నిక జరిగింది. ఎన్నికైన వారితో డీసీవో నర్సయ్య, హన్మంతరెడ్డి ప్రమాణ స్వీకారం చేయించి నియామక పత్రం అందజేశారు.

ఎన్నికైన 15 మంది డైరెక్టర్లు వీరే...

భాస్కర్ రెడ్డి, బొప్పు సతీశ్, కన్మంత రెడ్డి సత్యపాల్ రెడ్డి, ఉదారి చంద్రమోహన్ గౌడ్, కటుకం హరీశ్, కాసర్ల శ్రీనివాస్, కేశెట్టి సంతోష్ కుమార్, చందూరి మహేందర్, చుంచు శంకరయ్య, పవన్ కుమార్ తివారి, బుద్ధినేని సత్యనారాయణ రావు, ములుకల్ల సత్యనారాయణ రెడ్డి, యెడ్ల కిషన్, వీ మధుసూదన్ రెడ్డి, సురభి శరత్ కుమార్ ఐఆర్‌సీఎస్ డైరెక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లందరూ కలిసి ఐఆర్‌సీఎస్ చైర్మన్‌గా కంకణాల భాస్కర్ రెడ్డిని, వైస్ చైర్మన్‌గా బొప్పు సతీశ్‌ను, కోశాధికారిగా కన్మంతరెడ్డి సత్యపాల్ రెడ్డిని ఎన్నుకున్నారు.

కుటుంబ సభ్యుల చెంతకు తప్పిపోయిన మహిళ

సరోజను కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న ఎస్ఐ చంద్రకుమార్

మంచిర్యాల అర్బన్, మార్చి 5 : నిస్సహాయ స్థితిలో పట్టణంలోని కాలేజ్ రోడ్‌లో తిరుగుతున్న మతి స్థిమితం లేని మహిళను కుటుంబ సభ్యులకు అనాథ ఆశ్రమ నిర్వాహకుడి సాయంతో పోలీసులు అప్పగించారు. ఈ నెల 3న కాలేజ్ రోడ్‌లో తనకు ఎవరూ లేరంటూ ఏడుస్తూ వెళ్తున్న మహిళకు కల్వరీ యువశక్తి అనాథ ఆశ్రమ నిర్వాహకుడు ములుకల కుమార్ భోజనం అందజేశాడు. ఆమె వద్ద ఉన్న ఆధార్ కార్డు ఆధారంగా షేర్ల సరోజ అని తెలుసుకొని లక్షెట్టిపేట ఎస్ఐ చంద్రకుమార్‌కు సమాచారం అందించారు. ఎస్ఐ ఆదేశాల మేరకు ఆశ్రమంలో తాత్కాలిక వసతి కల్పించారు. కుటుంబ సభ్యులను పిలిపించి వివరాలు సేకరించగా సరోజ పది సంవత్సరాల నుంచి మతిస్థిమితం లేక తిరుగుతున్నదని తెలుసుకున్నారు. మంగళవారం సరోజ భర్త కిషన్, కూతురు మంచిర్యాలలోని ఆశ్రమానికి వెళ్లి ఆశ్రమ నిర్వాహకుడితో మాట్లాడి లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లారు. ఎస్ఐ చంద్ర కుమార్ సమక్షంలో సరోజను వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆశ్రమ నిర్వాహకుడు కుమార్‌తో పాటు పోలీసులకు సరోజ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా రుద్ర హోమం

మంచిర్యాల ఏసీసీ, మార్చి 5: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 26వ వార్డు గౌతమినగర్‌లోని కోదండ రామాలయంలో చండీ సహిత రుద్ర హోమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖా ప్రేం సాగర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆమెను ఆలయ అర్చకులు, నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు 266 మంది గైర్హాజరు

మంచిర్యాల అర్బన్, మార్చి 5 : జిల్లాలోని 25 పరీక్షా కేంద్రాల్లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 266 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. 96.07 శాతం విద్యార్థులు పరీక్ష రాశారు. మంగళ వారం 6,776(జనరల్ 5,648, వొకేషనల్ 1,128) మంది విద్యార్థులకుగాను 6,510(జనరల్ 5,410, వొకేషనల్ 1,100) మంది పరీక్షలు రాయగా 266 (జనరల్ 238, వొకేషనల్ 28) మంది విద్యార్థులు వివిధ కారణాల చేత పరీక్షకు గైర్హాజరయ్యారు.

వృథాగా తాగునీరు..

• మూడు రోజులుగా ఇబ్బందులు

కిష్టంపేట్ వద్ద పైప్‌లైన్ పగిలి వృథాగా పోతున్న తాగునీరు

తాండూర్, మార్చి 5 : మండలంలోని కిష్టంపేట గ్రామపంచాయతీలో (మహారాజులవాడ) శివారులోని మిషన్ భగీరథ నీళ్ల ట్యాంక్‌కు సరఫరా అయ్యే నీళ్ల పైపులైన్ పగిలి నీళ్లు వృథాగా పోతున్నాయి. దీంతో మూడు రోజులుగా ఇంటింటికీ నీళ్లు రాక ఇబ్బంది పడుతున్నామని కిష్టంపేట గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా మిషన్ భగీరథ సంబంధిత అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.

సింగరేణి

ఆటల్లోనూ మహిళలు ముందుండాలి

మహిళలకు పోటీలను ప్రారంభిస్తున్న సేవా అధ్యక్షురాలు సవిత

మందమర్రి, మార్చి 5: విద్య, వైద్యం, స్వయం ఉపాధి తదితర అన్ని రంగాలతో పాటు ఆటల పోటీల్లోనూ ముందుండాలని సింగరేణి మందమర్రి ఏరియా సేవా సమితి అధ్యక్షురాలు ఏ.సవిత పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కమ్యూనికేషన్ సెల్, సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం మందమర్రి పట్టణంలోని సింగరేణి సీఈఆర్ క్లబ్‌లో మహిళలకు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సేవా సమితి అధ్యక్షురాలు ఏ. సవిత మాట్లాడుతూ మహిళలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. త్రోబాల్, బాంబ్ ఇన్ బ్లాస్ట్, మ్యూజికల్ బాల్, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. పోటీల్లో విజేతలకు మహిళా దినోత్సవం రోజున బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు. పోటీల్లో మందమర్రి ఏరియాలో పని చేసిన ఉద్యోగుల కుటుంబాల మహిళలు, పరిసర ప్రాంతాలకు చెందిన 200 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, కమ్యూనికేషన్ సెల్, సేవా సమితి కో ఆర్డినేటర్, డీవైపీఎం ఎండీ ఆసీఫ్, ఫ్యాకల్టీలు, సేవా సమితి, కమ్యూనికేషన్ సెల్, గ్రౌండ్, స్విమ్మింగ్ పూల్ కో ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్‌లో..

పోటీలను ప్రారంభిస్తున్న డీవైపీఎం సంతన్

శ్రీరాంపూర్, మార్చి 5 : ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో మహిళలకు ఏర్పాటు చేసిన ఆటల పోటీలను డీవైపీఎం సంతన్, సేవా సమితి కార్యదర్శి కొట్టె జ్యోతి ప్రారంభించారు. మహిళకు మ్యూజికల్ చైర్, బాల్ ఇన్‌బాస్కెట్, టగ్ ఆఫ్ వార్, బాంబ్ బ్లాస్ట్, పోటీలు నిర్వహించారు. మహిళా దినోత్సవాన్ని సంతోషంగా నిర్వహించుకోవాలని కోరారు. విధులకు వెళ్లడానికి మహిళలు ప్రోత్సాహం అందించడంతోనే కార్మికులు సక్రమంగా విధులు నిర్వహించగలుగుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమం లో డబ్ల్యూపీఎస్‌జీఏ కోఆర్డినేటన్ సురేశ్, సహాయ కార్యదర్శి తిరుమల, శారద, భవానీ, మమత, మంగ, సునీత, రజిత పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మేనేజర్‌కు వినతి పత్రం ఇస్తున్న ఏఐటీయూసీ నాయకులు

శ్రీరాంపూర్, మార్చి 5 : శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే 5గని కార్మికుల సమస్యల పరిష్కారానికి మంగళవారం మేనేజర్ అబ్దుల్ ఖాదర్‌కు వినతి పత్రం ఇచ్చినట్లు ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే వీరభద్రయ్య పేర్కొన్నారు. బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కె సమ్మయ్య ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలు మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. గనిలో కొత్త ఎస్‌డీఎల్ యంత్రాలు ఏర్పాటు చేయాలని, కార్మికులకు పని ముట్లు అందుబాటులో ఉంచాలని, ఆ